## 52

# రాళ్లు కేకలు వేసిన వేళ

*"ఒలీవలకొండనుండి, దిగుచోటికి ఆయన సమీపించుచున్నప్పుడు శిష్యుల సమూహమంతయు సంతోషించుచు ... తాము చూచిన అద్భుతములన్నిటిని గూర్చి మహా శబ్దముతో దేవుని స్తోత్రము చేయసాగిరి. ఆ సమూహములో ఉన్న కొందరు పరిసయ్యులు*

*'బోధకుడా, నీ శిష్యులను గద్దింపుమని' ఆయనతో చెప్పగా ఆయన వారిని చూచి, 'వీరు ఊరకుండిన యెడల ఈ రాళ్లు కేకలు వేయును!' అని మీతో చెప్పుచున్నాననెను" (లూకా 19:37–40).*

*"అప్పుడు దేవాలయపు తెర పైనుండి క్రింది వరకు రెండుగా చినిగెను; భూమి వణకెను; బండలు బద్దలాయెను; సమాధులు తెరవబడెను; నిద్రించిన అనేక మంది పరిశుద్ధుల శరీరములు లేచెను; వారు సమాధులలోనుండి బయటికి వచ్చి ఆయన లేచినతరువాత పరిశుద్ధ పట్టణములో ప్రవేశించి అనేకులకు అగపడిరి" (మత్తయి 27:51–53).*

మధ్యాహ్నం సుమారు మూడు గంటలకు, యేసు, మన పాపముల కొరకు తన్ను తాను బల్యర్పణగా అర్పించుకొనుచు ఆరు గంటల సమయం గడిపి, ఒకటి తరువాత మరొకటి వరుసగాను త్వరత్వరగాను నాలుగు మాటలు పలికాడు. "నా దేవా, నా దేవా, నన్నెందుకు చెయ్యి విడిచితివి?" (మత్తయి 27:46; మార్కు 15:34 చూడుము); "దప్పిగొనుచున్నాను" (యోహాను 19:28 చూడుము); "సమాప్తమైనది" (యోహాను 19:30 చూడుము); మరియు "తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను" (లూకా 23:46 చూడుము). ఆయన మొదటి మరియు చివరి పలుకులను "బిగ్గరగా" పలికాడని ప్రత్యేకించి చెప్పబడింది (మత్తయి 27:46, 50; మార్కు 15:34; లూకా 23:46 చూడుము).

యేసు తన తల వంచి తన ఆత్మను దేవునికి "అప్పగించినప్పుడు" (*aphiemi*) సిలువ మరణము తరువాత వెనువెంటనే జరుగుచు ఆయన మరణము దైవీక స్వభావముతో కూడి యున్నదని ప్రమాణీకరించుటకు మత్తయి నాలుగు రూఢియైన సూచనలను రచించాడు. దేవాలయపు తెర పైనుండి క్రింది వరకు చినుగుట, బండలను బద్దలు చేయుచు భూమిని వణికించిన భూకంపము, యెరూషలేము చుట్టుప్రక్కల ఉండిన సమాధులు తెరవబడి కొందరు పరిశుద్ధులు లేచుట, యేసు దేవుని కుమారుడైయుండెనని శతాధిపతి మరియు ఆయనతో కూడ ఉండిన వారిలో కొందరు యిచ్చిన సాక్ష్యమును ఆయన పేర్కొన్నాడు (మత్తయి 27:51–54).

సిలువ మీద మరణించినవాడు, దేవుని కుమారుడు, దైవత్వములోని రెండవ సభ్యుడై యుండెనను వాస్తవమును అంగీకరించు మనము, కొన్ని అద్భుతకరమైన సూచనలు అదే సమయంలో సంభవించుచు దాని ప్రామాణికతను రూఢిపరచుటనుబట్టి ఆశ్చర్యపడుము. యేసు జన్మించినప్పుడు, ఈ సంఘటన యొక్క ప్రాముఖ్యతను మానవులందరూ అర్థంచేసికొనునట్లు దేవుడు మానవాళికి దూతల సైన్య సమూహము యొక్క సాక్ష్యమునిచ్చాడు (లూకా 2:13–14). యేసు బాప్తిస్మము పొందినప్పుడు ఆయన తన కుమారుడని తండ్రియైన దేవుడు అందరికీ వినబడేటట్లుగాను సూటిగాను వినిపించాడు (మత్తయి 3:16, 17). ఇప్పుడు, సిలువ మరణము ముగింపుకు వచ్చుచున్న సందర్భంలో, దేవుని కుమారుడు తనను తాను లోక పాపముల పరిహారార్థమై అర్పించుకున్నాడని ప్రతి ఒక్కరు ధైర్యంగా విశ్వసించునట్లు సూచనలు ఇవ్వబడినవి.

నిర్దిష్టంగా చెప్పుకుంటే, భూకంపము యొక్క సాక్ష్యము అని అన్నప్పుడు దానిలో గల భావమేమైయున్నట్లు? రాళ్లు కేకలు వేసినప్పుడు, అవి తెలియజెప్పిన సందేశమేమిటి?

*"యేసు ఎవరైయున్నారో ప్రత్యక్షంగా చూచి నిర్ధారించుకొనండి!"* అని రాళ్లు చెప్పాయి.

ఈ భూకంపము, బండలు బద్దలగుట, క్రీస్తుయొక్క దైవత్వమును చాటిచెప్పాయి. యూదులు నేరము మోపినట్లు, "తాను దేవుని కుమారుడనని ఇతడు చెప్పుకొనెను" అను వాస్తవము, యేసు పట్టబడుట, ఆయనకు తీర్పులు తీర్చబడుట, మరియు సిలువమరణము నొందుట జరుగుచుండగా ఎదురైన ప్రశ్నార్థక సమస్యయై యుండినది (యోహాను 19:7). ఒకే సారిగా సంభవించిన అద్భుతముల పరంపరతో దాని నిదర్శనము తారాస్థాయికి చేరుకొనుటయేగాక కొందరు వెంటనే ఒప్పించబడ్డారని మత్తయి చెప్పుచున్నాడు: "శతాధిపతియు ఆయనతో కూడ యేసునకు కావలియున్నవారును, భూకంపమును జరిగిన కార్యములన్నిటిని చూచి, మిక్కిలి భయపడి, 'నిజముగా ఈయన దేవుని కుమారుడు' అని చెప్పుకొనిరి" (మత్తయి 27:54). ఈ దృశ్యమును చూచిన తరువాత సిలువవేయబడినవాడు నిజముగా దేవుని కుమారుడును, లోక రక్షకుడునై యుండెనని ఈ శాతాధిపతి వలెనే ఎవరు ఒప్పింపబడగలరు?

ఖచ్చితంగా, మత్తయి వ్రాసిన మాటలకు యోహాను వ్రాసిన వివరమును ఈ క్రింది విధంగా చేర్చుట లేఖనముల ప్రయోగాత్మక ప్రయోజనముకు అతుకని అంశమై యుండదు: [దేవాలయపు తెర చినుగుట, భూమి వణకుట, సమాధులు తెరవబడి ఆయన లేచిన తరువాత పరిశుద్ధులు యెరూషలేములో అగపడుట, శాతాధిపతి సాక్ష్యము] "యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను" (యోహాను 20:31).

*"అక్కడ జరిగినదేంటో ప్రత్యక్షంగా చూచి నిర్ధారించుకొనండి" అని రాళ్లు తెలియజెప్పినవి.* ఈ భూకంపము, బండలు బద్దలగుట, దేవుని కార్యము సార్థకంగా ముగించబడినదనుటకు సాక్ష్యమై యుండినవి. సీనాయి పర్వతము యొద్ద, ఆయన అక్కడ ఉండినాడనియు ఆయన తన ప్రజలకు మోషే ధర్మశాస్త్రమును ఇచ్చుటలో ఆయన వ్యక్తిత్వము వహించుచుండిన గంభీరమైన పాత్ర ప్రాముఖ్యమైనదను సందేశమును తెలియజేయుటకు దేవుడు కంపించుచుండిన పర్వతమును వాడుకున్నాడు. "యెహోవా అగ్నితో సీనాయి పర్వతము మీదికి దిగి వచ్చినందున అదంతయు ధూమమయమై యుండెను. దాని ధూమము కొలిమి ధూమమువలె లేచును, పర్వతమంతయు మిక్కిలి కంపించెను" అని మోషే చెప్పాడు (నిర్గమకాండము 19:18). "... ఇశ్రాయేలు దేవుడగు దేవుని సన్నిధిని ఆవలి సీనాయి కంపించెను" అని కీర్తనలు 68:8 చెప్పుచున్నది.

ఔను, సిలువమీద మన పాపముల నిమిత్తము ఆయన పాపమైనప్పుడు దేవుడు యేసు నుండి తన ముఖమును ప్రక్కకు త్రిప్పుకున్నాడు (మత్తయి 27:46); కానీ సిలువ యొద్ద దేవుని సన్నిధి ఉండినదంటే సిలువ మానవుని కల్పితము కాదు – అది దేవుని పనియై యుండినది. యేసు మేకులతో సిలువకు కొట్టబడిన తరువాత, ఆయన సిలువవేయబడవలసినదేనని పట్టుబట్టియుండినవారు, యూదుల నాయకులు, పెద్దగా ఉపశమన నిట్టూర్పు తీసియుండవచ్చును. "రోమా ప్రభుత్వ సహాయముతో, ఎట్టకేలకు మనము ఆయనను నిర్మూలించాము. మనము అనుకున్న ఉద్దేశములను సాధించాము. ఇక ఇప్పటి నుండి, మనము మరలా యూదా మతము వైపు మళ్లవచ్చును" అని వారు ఒకరితో నొకరు చెప్పుకొనియుండవచ్చును. ఏదిఏమైనా, ఈ సంఘటనకు మరొక ప్రక్క "దేవుడు నిశ్చయించిన సంకల్పమును ఆయన భవిష్యద్ జ్ఞానమును అనుసరించి అప్పగింపబడిన యీయనను ..." అని పేతురు చెప్పుట మనము వినగలము (అపొస్తలుల కార్యములు 2:23).

పేతురు చేసిన రెండవ ప్రసంగములో, ఆయన యింకా యిలా చెప్పాడు, "అయితే దేవుడు తన క్రీస్తు శ్రమపడునని సమస్త ప్రవక్తల నోట ముందుగా ప్రచురపరచిన విషయములను, ఈలాగు నెరవేర్చెను" (అపొస్తలుల కార్యములు 3:18). యుగములన్నిటి నిమిత్తమైన దేవుని ప్రణాళిక సిలువలో నెరవేరిందని రాళ్లు ప్రకటించాయి.

యేసు క్రీస్తు ఆయన దైవీకమైన ఉద్దేశముల ప్రకారమే పనిచేశాడని ఈ భూకంపము ప్రకటించింది. ఆయన ఏంచేయనై యుండెనో ముందుగానే తెలియజెప్పాడు. ఆయన "మనుష్యకుమారుడు మనుష్యులచేతికి అప్పగింపబడబోవుచున్నాడు; వారాయనను చంపుదురు; మూడవ దినమున ఆయన లేచును" అని చెప్పాడు (మత్తయి 17:22, 23). ఇంతేగాక, "ఇదిగో, యెరూషలేమునకు వెళ్లుచున్నాము; అక్కడ మనుష్యకుమారుడు ప్రధానయాజకులకును శాస్త్రులకును అప్పగింపబడును; వారాయనకు మరణశిక్ష విధించి, ఆయనను అపహసించుటకును కొరడాలతో కొట్టుటకును సిలువవేయుటకును అన్యజనులకు ఆయనను అప్పగింతురు; మూడవ దినమున ఆయన మరల లేచును ... మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెను" అని కూడా చెప్పాడు (మత్తయి 20:18, 19, 28).

*"ఇప్పటి నుండి యికముందు సత్యమై యుండబోవుచున్నదానిని ప్రత్యక్షంగా చూచి నిర్ధారించుకొనండి!"* అని రాళ్లు చాటించాయి. "సమాప్తమైనది!" అని యేసు పలికినప్పుడు, ఆయన యొక్క ఇహలోక పరిచర్య నిమిత్తమై సంకల్పింపబడిన దేవుని గొప్ప ప్రణాళికను ఆయన పూర్తిచేశాడని అవి చాటిచెప్పుచుండెను. బండలు బ్రద్దలగుట వలన కలిగిన శబ్దము ప్రవక్తలు ముందుగానే పలికినవన్నియును, దేవుని రూపకల్పన అంతయును నెరవేరి, ఇప్పుడు ఉండవలసిన స్థానంలో ఉన్నదని వాటి నిర్ధారణా ప్రతిధ్వనింపు ప్రభువు పలికిన మాటకు అదనపు బలాన్ని చేకూర్చాయి.

యేసు మరణముతో, క్రొత్త నిబంధన వాస్తవమైనదిగా చేయబడింది. యేసు, ఆయన మరణంతో, మనకు ప్రధాన యాజకుడై యుండునట్లు తాను చేయాల్సివుండిన కార్యభారాన్ని పూర్తి చేశాడు. "ఈ హేతువుచేత మొదటి నిబంధన కాలములో జరిగిన అపరాధములనుండి విమోచనము కలుగుటకై ఆయన మరణము పొందినందున, పిలువబడినవారు నిత్యమైన స్వాస్థ్యమును గూర్చిన వాగ్దానమును పొందు నిమిత్తము ఆయన క్రొత్త నిబంధనకు మధ్యవర్తియై యున్నాడు. మరణశాసనమెక్కడ ఉండునో అక్కడ మరణశాసనము వ్రాసినవాని మరణము అవశ్యము" (హెబ్రీయులకు 9:15, 16). దేవుని ప్రణాళిక ప్రకారము, క్రీస్తు మరణము, యేసు రక్షకుడుగాను, ప్రభువుగాను, మరియు ప్రధాన యాజకుడుగాను పరిపాలించు ఒక నూతన యుగమును ప్రవేశపెట్టును.

భూకంపములు దేవుడు మానవుని పట్ల వ్యవహరించు విధానములను క్రమానుగుణంగా నిర్వర్తించాయి మరియు యికముందును నిర్వర్తిస్తాయి. ఆయన తన తొలి నిబంధనను ప్రవేశపెట్టుచున్నాడని నొక్కివక్కాణించుటకు సీనాయి పర్వతము యొద్ద ఒక భూకంపమును కలుగజేశాడు, ఆయన సిలువలో రెండవ నిబంధనను ప్రవేశపెట్టుచున్నాడను సావధానమును తీవ్రంచేయుటకు ఒక భూకంపమును వాడుకొన్నాడు, మరియు యుగాంతమందు ఆయన మరొక భూకంపమును వాడుకొంటాడు. చిట్టచివరి భూకంపము క్రీస్తు ద్వారా దేవునియందు

నిలిచియున్నవారికి హాని చేయదు; కానీ నిత్య జీవమును గూర్చిన ఆయన సందేశాన్ని తృణీకరించినవారు ఆ భూకంపము వారిని ప్రభువు యొక్క మహా దినము నుండి దాచి తప్పించవలెనని కేకలు వేయుదురు. ఉన్నతమైన అలంకార భాషలో, యుగాంతమందు జరుగబోవు రోమా ప్రభుత్వము మరియు సమస్త మానవుల తీర్పును చిత్రీకరించుచు, అపొస్తలుడైన యోహాను ఇలా వ్రాసాడు:

> ఆయన ఆరవ ముద్రను విప్పినప్పుడు నేను చూడగా, పెద్ద భూకంపము కలిగెను; … పెద్ద గాలిచేత ఊగులాడు అంజూరపు చెట్లనుండి అకాలపు కాయలు రాలినట్టు ఆకాశ నక్షత్రములు భూమిమీద రాలెను. మరియు ఆకాశమండలము చుట్టబడిన గ్రంథమువలెనై తొలగిపోయెను. ప్రతి కొండయు ప్రతి ద్వీపమును వాటివాటి స్థానములు తప్పెను. భూరాజులును, ఘనులును, సహస్రాధిపతులును, ధనికులును, బలిష్ఠులును, ప్రతి దాసుడును ప్రతి స్వతంత్రుడును కొండగుహలలోను బండసందులలోను దాగుకొని, "సింహాసనాసీనుడైయున్న వానియొక్కయు, గొఱ్ఱెపిల్లయొక్కయు, ఉగ్రతమహాదినము వచ్చెను దానికి తాళజాలినవాడెవడు? …" అని పర్వతములతోను బండలతోను చెప్పుచున్నారు (ప్రకటన 6:12–17).

❖◆❖◆❖

*"ఈ సిలువ మరణమునకు కేవలము ఒక్క వారము రోజుల క్రితమే, యేసు రాచరిక జయోత్సవముతో యెరూషలేములో ప్రవేశించుచుండగా జనసమూహము, '**ప్రభువు** పేరట వచ్చు రాజు స్తుతింపబడునుగాక: పరలోకమందు సమాధానమును. సర్వోన్నతమైన స్థలములలో మహిమయు ఉండునుగాక అని… మహా శబ్దముతో దేవుని స్తోత్రము చేయసాగిరి.' ఆ సమూహములో ఉన్న కొందరు పరిసయ్యులు, 'బోధకుడా, నీ శిష్యులను గద్దింపుమని' ఆయనతో చెప్పగా ఆయన వారిని చూచి, 'వీరు ఊరకుండినయెడల ఈ రాళ్లు కేకలు వేయునని' మీతో చెప్పుచున్నాననెను' (లూకా 19:38–40). యేసు యెరూషలేములో ప్రవేశించుట విజయోత్సాహముతో కూడినదై యుండినట్లు అగుపించిన ప్రవేశము ఒక విషాదాంత ప్రవేశంగా మారిపోయింది. సిలువపై సంభవించిన మరణము ఒక విషాదాంతమైనదై యున్నట్లు అగుపించిన మరణము ఒక విజయోత్సవముతో కూడిన మరణంగా మారింది, ఏలయనగా ఇప్పుడు రాళ్లు కేకలు వేశాయి. జనసమూహమంతా సద్దుమణిగిపోయింది, కానీ రాళ్లు సిలువవేయబడినవాని దైవత్వము గూర్చి ఒక సాక్ష్యమును కేకలువేస్తూ తెలియజెప్పాయి."[1]*

---

సూచన

[1]Homer H. Boese, *The Miracles of Golgotha* (Grand Rapids, Mich.: Baker, 1963), 61.